# Informal Meeting of SAARC Council of Ministers (Virtual Mode)

September 24, 2020

## సార్క్(ఎస్ఏఏఆర్సీ) మంత్రి మండలి అనధికారిక సమావేశం (వర్చువల్ విధానం)

సెప్టెంబర్ 24, 2020

1. సెప్టెంబర్ 24, 2020న సార్క్ మంత్రి మండలి వార్షిక అనధికారిక సమావేశంలో భారత్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డా. ఎస్. జైశంకర్ పాల్గొన్నారు. నేపాల్ నేతృత్వంలో వర్చువల్ విధానంలో జరిగిన ఈ భేటీకి సార్క్ సభ్య దేశాలన్నీ హాజరయ్యాయి.

2. 1997 నుంచి ఈ అనధికారిక సమావేశాలు జరుగుతున్నాయి. యూఎన్జీఏ సమావేశాల్లో విదేశాంగ మంత్రులు పాల్గొనే సందర్భంగా సార్క్ దేశాలకు సంబంధించిన అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడానికి ఈ వేదికను అవకాశంగా ఉపయోగించుకుంటున్నాయి.

3. సెప్టెంబర్ 26, 2020న న్యూయార్క్లో నిర్వహించిన సార్క్ మంత్రి మండలి గత అనధికారిక సమావేశం నుంచి ఇప్పటివరకూ ప్రాంతీయ సహకారానికి సంబంధించిన స్థితిగతులపై ఒక నివేదికను సెక్రటరీ-జనరల్ నుంచి ఈ భేటీ అందుకుంది.

4. కోవిడ్-19 మహమ్మారిపై పోరాటానికి ప్రాంతీయంగా చేస్తున్న ప్రయత్నాలను ఈ సమావేశం సమీక్షించింది. ముఖ్యంగా, సార్క్ దేశాలన్నింటిలో మహమ్మారిని ఎదుర్కొనే దిశగా కలిసికట్టుగా చేపట్టాల్సిన చర్యల గురించి మార్చి 15, 2020న సార్క్ దేశాధినేతలతో ఒక వీడియో కాన్ఫరెన్స్ను నిర్వహించడంలో గౌరవనీయ భారత ప్రధాని నాయకత్వాన్ని ఈ భేటీలో పాల్గొన్నవారందరూ ప్రశంసించారు. అన్ని దేశాల స్వచ్ఛంద సహకారంతో సార్క్ కోవిడ్-19 అత్యవసర నిధి ఏర్పాటు కూడా ఇందులో ఉంది.

5. అనుసంధాన, సమగ్ర, సురక్షిత మరియు సంపన్న దక్షిణాసియా నిర్మాణంలో సార్క్ కోసం భారత్ దృఢంగా కట్టుబడి ఉందన్న విషయాన్ని డా. జైశంకర్ తన ప్రకటనలో పునరుద్ఘాటించారు. సార్క్ అధినేతల వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆరోగ్య నిపుణులు, వాణిజ్య అధికారులతో వర్చువల్‌గా సమావేశాల నిర్వహణ, కోవిడ్-19 సమాచార ఎక్స్ఛేంజ్ ఫ్లాట్ఫామ్(సిఓఐఎన్ఈఎక్స్) రూపకల్పన, విదేశీ కరెన్సీ మార్పిడి (స్వాప్) మద్దతు అలాగే సార్క్ ఫుడ్ బ్యాంక్ యంత్రాంగాన్ని క్రియాశీలం చేయడం సహా భారత్ చేపట్టిన పలు చర్యలను ఈ సందర్భంగా ఆయన హైలైట్ చేశారు. సార్క్ కోవిడ్-19 అత్యవసర నిధి, కీలకమైన ఔషధాలు, వైద్యపరంగా వినియోగించే వస్తువులు, కోవిడ్ రక్షణ మరియు పరీక్ష కిట్లు ఇంకా ఇతరత్రా పరికరాలకు సంబంధించి 2.3 మిలియన్ డాలర్ల మొత్తాన్ని భారత్ సమకూర్చిన విషయాన్ని జైశంకర్ తెలియజేశారు. ఇవన్నీ సార్క్ ప్రాంతానికి చెందిన దేశాలకు అందించామని వెల్లడించారు. కోవిడ్-19 మహమ్మారిపై పోరులో సార్క్ దేశాలకు సాయం అదించడంలో భారత్ తన నిబద్ధతను కొనసాగిస్తుందని ఆయన ఉద్ఘాటించారు.

6. ఉగ్రవాదం మూలాలు, సంబంధిత శక్తులను అంతం చేయడానికి కలిసికట్టుగా పాటుపడాల్సిన అవసరం ఉందని సార్క్ సభ్య దేశాలకు డా. జైశంకర్ పిలుపునిచ్చారు. సార్క్ లక్ష్యాలకు ప్రతిబంధకంగా నిలుస్తున్న తీవ్రవాదం మరియు వివాదాల రహిత వాతావరణానికి ప్రోత్సాహం ఇంకా మద్దతు పలకడం ద్వారా దక్షిణాసియా మొత్తం తన పూర్తి సామర్థ్యంతో వృద్ధి చెందేందుకు, సమష్టిగా అలాగే సంపదను పెంపొందించుకోవడానికి వీలవుతుందని ఆయన వివరించారు.

**న్యూఢిల్లీ**
**సెప్టెంబర్ 24, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.